46. తపస్సు అంటే ఏమిటి?

తన వృత్తికు ధర్మం ఆచరించటం.

47. క్షమ అంటే ? ద్వంద్వాలు సహించడం

48.సిగ్గు అంటే ఏమిటి?

చేయరాని పనులంటే జడవడం

49. సర్వధనియనదగు వాడెవరు?

ప్రియాప్రియాలను సుఖఃదుంఖాలును సమంగా ఎంచువాడు.

50.జ్ఞానం అంటే ఏమిటి?

మంచిచెడ్డల్ని గుర్తించగలగడం

51. దయ అంటే ఏమిటి?

ప్రాణులన్నిటి సుఖము కోరటం

52.ఆర్జవం అంటే ఏమిటి?

సదా సమభావం కలిగి వుండటం

53. సోమరితనం అంటే ఏమిటి?

ధర్మ నెవరవేర్చకుండా ఉండటం

54. శోకం అంటే ఏమిటి?

అజ్ఞానం కలిగివుండటం

55. ధైర్యం అంటే ఏమిటి?

ఇంద్రియ నిగ్రహం

56.స్నానం అంటే ఏమిటి?

మనస్సులో మాలిన్యం లేకుండాచేసుకొనటం

57. దానం అంటే ఏమిటి?

సమస్తప్రాణుల్ని రక్షించటం

58.పండితుడెవడు? ధర్మం తెలిసినవాడు

59. మూర్ఖుడెవరు?

ధర్మం తెలియక అడ్డంగా వాదించేవాడు.

60. ఏది కాయం? సంసారానికి కారణమైంది

61. అహంకారం అంటే ఏమిటి? అజ్ఞానం.

62. డంభం అంటే ఏమిటి?

తన గొప్ప తానే చెప్పుకొవటం.

63.ధర్మం, అర్థం, కామం ఎక్కడ కలియును?

తన భార్యలో, తన భర్తలో

64. నరకం అనుభవించేవారెవరు?

ఆశపెట్టి దానం ఇవ్వనివాడు; వేదాల్ని ధర్మశాస్త్రాల్ని, దేవతల్ని, బ్రాహ్మల్నీ, ద్వేషించేవాడు. దానం చేయనివాడు.

65. బ్రాహ్మణత్వం ఇచ్చేది ఏది? కలమా, ప్రవర&తనా, వేదాలు చదవడమా, శాస్త్రాజ్ఞానమా?

ప్రవర్తన మాత్రమే

66.మంచిగా మాట్లాడేవారికి ఏమి దొరుకుతుంది?

మైత్రి

67. ఆలోచించి పనిచేసేవాడు ఏమవుతాడు?

అందరి ప్రశంసలు పొంది గొప్పవాడవుతాడు.

68. ఎక్కువమంది మిత్రులున్నవాడుఏమవుతాడు?

సుఖపడతాడు.

69. ఎవడు సంతోషంగా ఉంటాడు?

అప్పులేనివాడు. తన ఇంట్లో ఏ ఆకో అలమో పండించుకు తినువాడు.

70.ఏది ఆశ్యర్యం?

ప్రాణులు ప్రతిరోజు మరణిస్తూ ఉండడం చూస్తు తానే శాశ్వతంగా ఈ భూమిమీద ఉండిపోతాను అనుకోవడం.

71.లోకంలో అందరి కన్నా ధనవంతుడెవరు?

ప్రియము, అప్రియము, సుఖము, దుంఖమూ, మొదలైన వాటిని సమంగా చూసేవాడు.

72.స్థితప్రజ్ఞుడని ఎవరిని అంటారు?

నిందాస్తుతులందూ, శీతోష్ణాదులందూ , కలిమి లేములందు,సుఖదుఃఖాదులందు సముడై లభించిన దానితో సంతృప్తుడై, అభిమానాన్ని విడచి అరిషడ్వర్గాలను జయించి, స్థిరబుద్ధికలవాడై ఎవరైతే ఉంటారో వానినే స్థితప్రజ్ఞుడంటారు.

**జయ జయ ప్రియ భారతి** — దేవులపల్లి వేంకటకృష్ణ శాస్త్రి

జయ జయ జయ ప్రియ భారత
జనయిత్రీ, దివ్యధాత్రి
జయ జయ జయ శత సహస్ర
నరనారీ హృదయనేత్రి
జయజయ సశ్యామల సు
శ్యామ చలచ్చేలాంచల
జయ వసంత కుసుమలతా
చరిత లలిత చూర్ణ కుంతల
జయ మదీయ హృదయాశయ
లాక్షారుణ పదయుగళా
జయ జయ జయ ప్రియ భారత ॥
జయ దిశాంత గత శకుంత
దివ్యగాన పరితోషణ
జయ గాయక వైతాళిక
గళ విశాల పద విహరణ
జయ జయ జయ ప్రియ బారత
జనయిత్రీ, దివ్యధాత్రి !

**భారతీయ వీరులం** – దాశరథి

భారతీయ వీరులం
భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం
మాతృదేశ గౌరవం
కాపాడే ధీరులం
మాతృదేవ గౌరవం
కాపాడే దీరులం
శాంతి కోరు పాపలం
సమత పెంచు బాలలం
మేము భావి పౌరులం
త్యాగధనుల వారసులం
మేము భావి పౌరులం
త్యాగదనుల వారసులం
త్యాగధనుల వారసులం
వేష భాష లేవైనా
మతాచారమేదైనా
మనం భారతీయులం
ఒకే తల్లి పిల్లలం
మనం భారతీయులం
ప్రతిభను నిలబెట్టుదాం
మనమంతా సైనికులం
మనం ప్రజాసేవకులం
జాతి స్వేచ్ఛ నపహరించు
శత్రువులనెదిరించితాం
విజయం సాదించుతాం
విజయం సాధించుతాం
జయపతాక నెగరవేద్దాం
హిమశైల కిరీటయై
సముద్ర పాదపీఠయై
గంగ, యమున, గోదావరి
కృష్ణ వేణి సహితయై
మన తల్లికి జోహార్
భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం
భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం

**తల్లీ భారతి!** – దాశరథి

తల్లీ భారతి వందనం
తల్లీ భారతి వందనం
నీ ఇల్లే మా నందనం
మేమంతా నీ పిల్లలము
నీ చల్లని ఒడిలో మల్లెలము
తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మా
చదువులు బాగా చదివెదమమ్మా
కులమత భేదం మరచెదము
కలతులు మాని మెలగెదము
కుల మత భేదం మరచెదము
కలతలు మాని మెలగెదము
మానవులంతా సమానులంటూ
మానవులంతా సమానులంటూ
నవ భారతికే నవోదయం
భావి పౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం
భారత జనులకు జయం జయం

36. నాలుకాళ్ళుండు, నడయాడలేదు. చేతులు రెండుండు పనిచేయలేవు, ఎవరైనా వస్తే మర్యాద చేసుంది, కూర్చుండబెడతుది, గౌరవిస్తుంది.

37. ఒక పండు – పండుకు పన్నెండు తొనలు, తొనకు మ్ఫుయిగింజలు పదునైదు తెలుపు పదునైదు నలుపు.

38. తల నుండి పొగ చిమ్ముచుండు,భూతముగాదు, కన్నులెర్రగ ఉండు,రాకాసిగాదు,పాకిపోవుచుండు పాముగారు.

39. పదములారుకలవుబంభరంబా, కాదు; రెక్కలుండుగాని పక్షిగానేరదు.

40. నిగనిగ లాడే నిర్మల వస్తువు, ఘమఘమలాడే గుమ్మగు వస్తువు,భుగభుగ మండే పరిమళ వస్తువు,నీటికి నానదు గాలికి కరగు, నిప్పుకు మండు.

41. మా తాత దొడ్డిలో మంచి ఎద్దుల మంద,ఎద్దులు పడుకుంటే పగ్గాలు మేస్తాయి.

42. తెల్లని బంతి చల్లని బంతి అందని బంతి ఆడని బంతి.

43. అన్నీవేసి చూడు నవలావేసి చూడు!

44. మూట విప్పితే ముత్యాలు

45.రంగంలేని రంగం

46. సంపాదన ఒకరిది, అనుభవం ఇంకొకరిది.

47. తండ్రి గరగర, తల్లి పీచు, పీచు, బిడ్డలు రత్న మాణిక్యాలు, మనుములు మంచి ముత్యాలు.

48. నానోరు మూసుకోదు నా నాలుక ఊరు కోదు తగిలితే అరుస్తాను, నేనెవరిని?

49. పుట్టెడు సెనగల్లో ఒకటే రాయి?

50. అడవిలో పుట్టాను మేదరోళ్ల ఇంటిలో మెలిగాను,కడుపునిండా ఒంటి నిండా గాయాలు.

1. ప్రమిద 2. నక్షత్రాలు, 3. పదవులు 4. కన్య–పురుషుడు 5.గాలిపటం 6.పోక 7. చెప్పులు 8. చీపురు 9. కాళ్లు, కన్నులు, చేతులు, చెవులు 10. నెమలి 11. కలం 12. ఉత్తరం 13.నాలుక 14. శొంఠి, అల్లం, మిరియం, తేనె 15. చందమామ16. శంఖం 17. టెంకాయ 18.చింతపండు 19. లేత కొబ్బరికాయ 20. మొక్కజోన్నపొత్తు 21. కనురెప్పలు 22. కవ్వం 23. తేలు 24.తేనెపట్టు. 25. వీణ 26.గొడుగు 27. వల 28. సూర్యుడు 29. చాప 30. ఉడుత 31. సీతాకోక చిలుక 32. తాబేలు 33. మంచం 34. పాము 35. అక్షరాలు 36. కుర్చీ 37. పంచాంగం –సంవత్సరం, పన్నెండు నెలలు, ముప్పది రోజులు, శుక్షపక్షం, కృష్ణపక్షం, 38. రైలు బండి 39. ఈగ 40. కర్పూరం 41.గుమ్మడికాయ 42.జాబిలి 43. ఉప్పు 44. దానిమ్మ పండు 45. చదరంగం 46 చేతులు కడుపు 47. పనసపండు 48. గంట 49. చంద్రుడు 5.. వేణువు

తడిగుడ్డతో గొంతు కోయుట.
తనదాకా వస్తేగాని తలనొప్పి బాధ తెలీదు!
తన దీపమని ముద్దు పెట్టుకొన్నట్టు.
తన్నితే బూరెల గంపలో పడ్డట్టు.
తన్నుమాలిన ధర్మం మొదలు చెడ్డనేరం.
తల తాకట్టు పెట్టుట.
తలపాగా చుట్టడం రాక తల వంకరన్నట్టు.
తల ప్రాణం తోకకు వచ్చుట.
తల్లికి కూడు పెట్టని వాడు,
పిన తల్లికి చీర పెట్టాడట!
తాచెడ్డ కోతి వనమెల్ల చెరచినట్టు.
తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళ బెదరవు.
తాటి చెట్టు క్రింద పాలు త్రాగినట్టు.
తాడిని తన్నువాడిని తలదన్నే వాడుంటాడు.
తాతకు దగ్గులు నేర్వనగునా!
తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు.
తాను వలచింది రంభ, మునిగింది గంగ,
తానొకటి తలిస్తే దైవమొకటి తలచును,
తినబోతురుచి అడగనేల
తిలాపాపం తలో పిడెకుదు
తీ లాగితే డొంకంతా కదిలినట్లు.
తులసి వనంలో గంజాయి మొక్క
తెగించినవ ఆనికి తెడ్డేలింగం.
దంచినమ్మకు బొక్కిందే దక్కుడు.
దినదిన గండం నూరేళ్లు నూరేళ్లు ఆయుష్షు
దీపముండగనే ఇల్లు చక్కబెట్టుకోవలె.
దున్నపోతు ఈనిందంటే దూడను
కట్టమన్నట్టు.
దురాశ దుఃఖానికి చేటు
దూరపు కొండలు నునుపు
దేవుడు వరమిచ్చిననూ పూజారి
వరమియ్యడుగదా !
దొంగకు దొంగ బుద్ధి, దొరకు దొర బుద్ధి,
దొంగ చేతికి తాళం ఇచ్చినట్టు
నడమంత్రపు సిరి వస్తే అర్ధరాత్రి గొడుగు
పట్టమాన్నడట.
నారు పోసినవాడే నీరు పోస్తాడు.
నిండుకుండ తొణకదు.
నిజమాడితే నిష్ఠూరం
నిప్పుముట్టనిదే చేయి కాలదు.
నిప్పులేనిదే పొగరాదు.
నీరు పల్లమెరుగు నిజం దేవుడెరుగు.
నుదుట రాసి నోట పలికించుట.
నోరు మంచిదయితే ఊరు మంచిదే అగును.
పట్టుచీర ఎరువు ఇచ్చి పీట పట్టుకు తిరిగినట్టు.
పాడిందే పాడరా! పాచిపళ్ళ దాసరి.
పాలుపోసి పెంచినా పాముకు విషం పోదు.
పిండికొద్దీ రొట్టె.
పిచ్చికుదిరింది తలకి రోకలి చుట్టమన్నట్టు.
పిట్ట కొంచెం కూతఘనం.
పిడుక్కి బియ్యానికి ఒకే మంత్రం.
పిల్లకాకికి ఏమి తెలుసు ఉండేలు దెబ్బ.
పిల్లికి ఎలుక సాక్ష్యం చెప్పుట.
పిల్లికి చెలగాటం ఎలుకకి ప్రాణసంకటం.
పుండుమీద కారం జల్లినట్టు.
పులినిచూచి నక్క వాత పెట్టుకొన్నట్టు.
పుల్లయ్య వేమవరం వెళ్లినట్టు.
పువ్వు పుట్టగనే పరిమళిస్తుంది.
పూలమ్మినచోటనే పుల్లలమ్మువలసి రావడం.
పూలవాసన నారకు పట్టినట్టు.
పెదవి దాటితే పెన్న దాటినట్టు.
పెనంలోంచి పొయ్యిలో పడ్డట్టు.
పెరుగుట విరుగుట కొరకే.
పేదవాని కోపం పెదవికి చేటు.
పేనుకు పెత్తనమిస్తే తలంతా తెగగొరిగిందంతా.
పోరాని చోటుకు పోరాదు.
పోరునష్టం పొందు లాభం.
బతికి ఉంటే బలుసాకు తిని బతక వచ్చు.
బూడిదలో పోసిన పన్నీరు.
బోడి తలకు మోకాలు ముడి.
భక్తి లేని పూజ పత్రి చేటు.
మంచమున్నంతవరకూ కాళ్ళు చాచుకో!
మంచివానికి మాటే మందు.
మంత్రాలకు చింతకాయలు రాలుతాయా!
మగ్గం చేసిన తప్పు సాలె తీర్చాలి.
మనసు ఉంటే మార్గం ఉంటుంది.

మనిసి కాటుకు మందులేదు.
మీ ఇంట్లో పాలల్లోకి పంచదార లేకపోవడమూ మా ఇంట్లో గంజిలోకి ఉప్పులేక పోవడం ఒకటే!
మంజేతి కంకణానికి అద్దం దేనికి?
ముందుకు పోతే నుయ్యి వెనక్కి పోతే గొయ్యి
ముక్కుపిండి వసూలు చేయడం.
మూలిగే న్క మీద తాటి పండు పడ్డట్టు.
మెరిసేదంతా బంగారం కాదు!
మేఘాన్ని చూచి ఉన్న ముంతెడు నీళ్ళూ ఒలక బోసినుట్లు!
మొక్కై వంగనిది మానై వంగునా?
మొరుగుతున్న కుక్క కరవదు కదా?
మోసేవానికి తెలుసు బరువు.
రాజు కొట్గఆ మొగసలెకు మొరపెట్టుట.
రాజును చూచిన కళ్ళతో మొగుణ్ణి చూచిన మొట్టబుద్ధి.
రాయిగుద్దనేలేయి నొవ్వనేల.
రెక్కాడితే గాని డొక్కాడదు.
రొట్టె విరిగి నేతిలో పడ్డట్టు.
రోటిలో తల దూర్చి రోకటి పోటుకు వెరవనేల.
రోలు వచ్చి మద్దెలతో మొరపెట్టినట్టు!
రౌతుకొద్దీ గుర్రం.
లంకమేత గోదారీత.
లావు మీద వంపు తెలియదు.
వడ్లగింజలో బియ్యపు గింజ.
వీపుమీద కొట్టినా ఫరవాలేదు గాని కడుపుమీద మాత్రం కొట్టకూడదు.
విరిగే దాని కంటే వంగేదే మేలు.
విస్సన్న చెప్పిందే వేదం!
శంఖంలో పోస్తేగాని తీర్థం కాదు.
శివుని అజ్ఞలేనిదే చీమయినా కుట్టదు.
సముఖాన రాయబారమేల?
సిరిరా మోకాలొడ్డినట్టు.
సొమ్మొకడిది సోకొకడిది.
స్థానబలిమి గాని తన బలిమి కాదు.
హనుమంతుడి ముందా నీ కుప్పి గంతులు!

ఖగోళశాస్త్రపదములు – వివిరణ

అరోరా బొరియాలిస్ : ఉత్తరధృవ ప్రాంతాల్లో రంగు రంగుల కాంతులు కన్పించే ఘట్టాలు. అరోరా ఆస్ట్రియాలిసిస్ అంటే దక్షిణ ధృవ ప్రాంతాల్లో కన్పించేవి.

ఈక్వినాక్స్ : భూమధ్యరేఖపై సూర్యుడు ఉన్న క్షణం(రాత్రి, పగలు సమానం) మార్చి 21, సెప్టెంబరు 23 న సంభవిస్తుంది.

ఉపగ్రహం : ఖగోళం చట్టూ సహజంగా గాని లేదా కృత్రిమంగా గాని పరిభ్రమించు ఖగోళ విశేషం.

ఉల్క : ఖగోళ విశేషం. విశ్వంలో మండుతూ భూమికి చేరిన గండశిల. (ఉదా : నమీబియాలో కన్పించిన ఉల్క బరువు 66 మెట్రిక్కు టన్నుల బరువు ఉంది.

కక్ష్య : ఒక ఖగోళం చుట్టు మరోక ఖగోళం పరిభ్రమించు తారాపథం.

కాంతి సంవత్సరం (లైట్ ఇయర్) : ఒక సంవత్సరంలో కాంతి పయనించిన దూరం ($9.46 \times 10^{12}$ కి.మీ) ఖగోళాల మధ్య దూరం కొలిచే ప్రమాణం.

క్వాసర్ : విశ్వంలో బహు దూరంలో క్వాసర్ కాంతివంతమైన గాలక్సీ కంటే వందరెట్లు ప్రకాశవంతమైన ప్రసిద్ధి 60 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో క్వాసర్ 3సి272 అనేది మనకు అతి సమీపంలో ఉన్న క్వాసర్.

గాలక్సీ : కోటానుకోట్ల తారల కూటమి, లక్షల కొద్ది గాలాక్సీలు విశ్వంలో ఉన్నాయి. సర్పిలాకారంలోగాని అండకారంలోగాని ఇవి ఉంటాయి.

గ్రహణం : ఒక ఖగోళం మరోక ఖగోళాన్ని కన్పించకుండా చేయడం ఉదా : సూర్యగ్రహణం, చంద్రగ్రహణం.

గ్రహములు : సూర్యునిచుట్టూ పరిభ్రమించే తొమ్మిది గ్రహాలు, బుద్ధుడు, శుక్రుడు, భూమి,కుజుడు, గురుడు,శని, యురేనస్,యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో.
తోకచుక్క : తలాతోకగల ఖగోళ విశేషం, తలవైపు నక్షత్ర కేంద్రకము,వాయుధూళితో నిండిన కొన్ని లక్షల కి.మీ పొడవైన తోక సూర్యునివైపు కనిపిస్తుంది. ఇవి కన్పించేతరచుదనం రెండు ఏళ్ళనుండి వేల సంవత్సరాలు ఉండుట కద్దు.
ధృవనక్షత్రం :సూర్యోదయానికి ముందు తూర్పువైపు కన్పించు తారా విశేషం.
నక్షత్రం –తారా: వేడిమినిగాని కాంతిని గాని స్వయంగా ఉత్పత్తి చేసుకొనె ఖగోళ విశేషం.సుమారు 5000తారలు  కంటికి కనబడతాయి.
నెబులా : విశ్వమందు కన్పించు వాయు, కణమయ నీహారికా విశేషము.
పల్సార్ : క్రాబ్‌నెబులాలో  వున్న  ఈ పల్సార్  విస్ఫోటన సూపర్ నోవా పరిశిష్టాల భ్రమణం. కాంతి పుంజము రేడియో తరంగాలుస్పందాలుగా(పల్స్)తిరుగుచుండే లైట్ హైస్ కాంతి పుంజంవలె వెలువడతాయి.
పాలపుంత  (మిల్కీవే) : మన భూమండలం చెంది గాలక్సీ సర్పిలం. ఇవందు 200 శతకోటి తారలున్నట్లు అంచనా
సూర్యుడు : మన నక్షత్రం  సౌరకుటుంబంలో మండుచున్న హైడ్రోజన్, హీలియం వాయుగోళం.
సోలిస్టిన్ : భూమధ్యరేఖ నుండి సూర్యునికి కదు దూరంగా ఉన్న క్షణం, (పగలు ఎక్కువుగా గాని తక్కువుగా గాని ఉండే)  – జూన్ 21, డిసెంబరు21.

తెలుదు అంకెలు  – సంఖ్యామానం

| అంకె | స్థానం | సంఖ్య |
|---|---|---|
| ౧ | ఒకటి | 1 |
| ౧0 | పదవ | $10^{1}$ |
| ౧00 | నూరు | $10^{2}$ |
| ౧000 | వేయి | $10^{3}$ |
| ౧0000 | పదివేలు | $10^{4}$ |
| ౧0,0000 | లక్ష | $10^{5}$ |
| ౧0,00,000 | పదిలక్షలు | $10^{6}$ |
| ౧00,00,000 | సహస్రకోటి | $10^{10}$ |
| | అర్బుదం | |
| ౧0000, 00,000 | న్యర్బుదం | |
| ౧00000,00,00,000 | ఖర్వం | $10^{11}$ |
| ౧000000,00,00,000 | మహాఖర్వం | $10^{12}$ |
| ౧0000000,00,00,000 | పద్మం | $10^{13}$ |
| ౧00000000,00,00,000 | మహాపద్మం | $10^{14}$ |
| ౧00000000,00,00,000 | క్షోణి | $10^{15}$ |
| ౧000000000,00,00,000 | మహాక్షోణి | $10^{16}$ |
| ౧000000000000000000 | శంఖం | $10^{18}$ |
| ౧0000000000000000000 | మహాశంఖం | $10^{19}$ |
| ౧000000000000,00,00,000 | క్షితి – | $10^{20}$ |

ఇలాగ 1 పక్కన సున్నాలు చేరిస్తే $10^{21}$ మహాక్షితి; $10^{22}$ – క్షోభం; $10^{23}$ –మహాక్షోభం; $10^{24}$ –నిధి; $10^{25}$ –మాహానిధి; $10^{26}$ – పరతం;$10^{27}$ –పరార్ధం; $10^{28}$–అనంతం; $10^{29}$ –అనంతం; $10^{29}$ –సాగరం; $10^{30}$ – అవ్యాయం; అమృతం; $10^{32}$ –అచింత్యం; $10^{33}$ –అమేయం; $10^{34}$ –భూరి; $10^{35}$ –మహాభూరి.

## సమాన సంఖ్యలు

| అరెబిక్ | రోమన్ | బైనరీ | అరెబిక్ | రోమన్ | బైనరీ |
|---|---|---|---|---|---|
| 1 | I | 1 | 50 | L | 110010 |
| 2 | II | 10 | 60 | LX | 111100 |
| 3 | III | 11 | 64 | LXIV | 1000000 |
| 4 | IV | 100 | 90 | XC | 1011010 |
| 5 | V | 101 | 99 | XCIX | 1100011 |
| 6 | VI | 110 | 100 | C | 1100100 |
| 7 | VII | 111 | 128 | CXXVIII | 10000000 |
| 8 | VIII | 1000 | 200 | CC | 11001000 |
| 9 | IX | 1001 | 256 | CCLVI | 100000000 |
| 10 | X | 1010 | 300 | CCC | 1001011000 |
| 11 | XI | 1011 | 400 | CD | 110010000 |
| 12 | XII | 1100 | 500 | D | 111110100 |
| 13 | XIII | 1101 | 512 | DX11 | 1000000000 |
| 14 | XIV | 1110 | 600 | DC | 1001011000 |
| 15. | XV | 1111 | 900 | CM | 1110000100 |
| 16 | XVI | 10000 | 1,000 | M | 1111101000 |
| 17 | XVII | 10001 | 1,024 | MXXIV | 10000000000 |
| 18 | XVIII | 10010 | 1,500 | MD | 10111011100 |
| 19 | XIX | 1011 | 2,000 | MM | 11111010000 |
| 20 | XX | 10100 | 4,000 | MV | 111110100000 |
| 21 | XXI | 10101 | 5,000 | V | 1001110001000 |
| 30 | XXX | 11110 | 10,000 | X | 10011100010000 |
| 32 | XXXII | 100000 | 200,000 | XX | 10011000100000 |
| 40 | XL | 101000 | 100,000 | C | 11000011010110000 |

## దశాంశ గుణిజాలు

| ఉపవర్గ | సంకేతం | | గుణిజాంకం |
|---|---|---|---|
| తేరా | T | $10^{12}$ | 1,000,000,000,000 |
| గిగా | G | $10^{9}$ | 1,000,000,000 |
| మెగా | M | $10^{6}$ | 1,000,000 |
| కిలో | h | $10^{3}$ | 1,000 |
| హెక్టా | da | $10^{2}$ | 100 |
| డెకా | d | 10 | 10 |
| డెసీ | c | $10^{-1}$ | 0.1 |
| సెంటీ | m | $10^{-3}$ | 0.01 |
| మిల్లీ | μ | $10^{-6}$ | 0.001 |
| మైక్రో | n | $10^{-9}$ | 0.000,001 |
| నానో | p | $10^{-12}$ | 0.000,000,001 |
| ఫైకో | f | $10-^{15}$ | 0.000,000,000,000,001 |
| అట్టో | a | 10−18 | 0.000,000,000,000,000,001 |

అవిభాజ్య భారత దేశానికి1946 డిసెంబరు6వ తేదిన రాజ్యంగ విధానపరిషత్తు ఏర్పడింది 1947 జూన్‌లో దేశబిభజన తీర్మాన ఫలితంగా ప్రత్యేక పాకిస్తాన్‌ను ఏర్పాటు జరిగిన తరువాతా పరిషత్తు భారత రాజ్యంగ నిర్మాణానికే పరిమితమైంది. పాకిస్తాన్ ప్రతినిధులు ఆ పరిషత్తు భారత రాజ్యంగ నిర్మాణానికే పరిమితమైంది. పాకిస్తాన్ ప్రతినిధులు ఆ పరిషత్తు నుండి వైదొలగారు. 1947 ఆగష్టు 14 నాడు రాజ్యంగ పరిషత్తు సచ్చిదానందసిన్హా అధ్యక్షతన సమావేశమైంది. కొన్నాళ్ళకు సిన్హా మరణించగా బాబూ రాజేంద్రప్రసాదు ఆ పరిషత్తుకు అధ్యక్షుడయ్యాడు. రాజ్యంగ ముసాయిదా ప్రతి ఫిబ్రవరి 1948లో సిద్ధమైంది. రాజ్యాంగానికి తుదిమెరుగులు దిద్దిన దానిని ఆమోదించారు (1949). 1950జనవరి 26 నాడు రాజ్యంగం అమలుఓకి రావడంతో భారత దేశం 'రిపబ్లిక్' అయింది అంటే భారదేశం ప్రజాసత్తాక గణతంత్ర్యరాజ్యంగా ప్రకటితమయిందన్న మాట. ఈ రాజ్యంగాన్ని నిర్మించిన ప్రముఖులలో వల్లభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, ఎన్.జి. రంగా, కళావెంకట్రావు, కల్లూరి సుబ్బారావు మొసలి కంటి తిరుమలరావు, నీలం సంజీవ రెడి&, భోగరాజు పట్టాభి సీతారామయ్య, మోటూరి సత్యనారాయణ, దుర్గాబాయి, బి. ఆర్. అంబేద్కర్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, చక్రవర్తుల రాజగోపాలచారి (రాజాజీ) ప్రభృతులుఉన్నారు. రాజ్యంగం అమలులోనికి వచ్చిన తర్వాత రాజ్యంగ పరిషత్తే దేశంలో మొట్టమొదటిసారిగా సార్వత్రిక ఎన్నికలు )1952) లో జరిగే వరకూ పార్లమెంటు వ్యవహరించింది.

భారత రాజ్యంగంలో ప్రధాన అంశాలు ఏమిటంటే –ప్రాథమిక హక్కులు (ఫండమెంటల్ రైట్స్) ఆదేశ సూత్రాలు (డైరెక్టివ్ ప్రిన్సపుల్స్), కార్యనిర్వాహక శాక (ఎగ్జిక్యూటివ్) రాష్ట్రపతి (ప్రెసిడెంట్),ఉపరాష్ట్రపతి (వైస్ ప్రెసిడెంట్) మంత్రివర్గం (కేబినేట్), లోక్‌సభ, రాజ్యసభ, న్యాయవ్యవస్థ (జుడీషియరీ – సుప్రీంకోర్టు) ఎన్నికల సంస్థ (ఎలక్షన్ కమీషన్), ప్రభుత్వ ఉద్యోగుల్ని ఎంపికచేసి వినియోగించే శాఖ (పబ్లిక్ సర్వీసస్ కమీషన్) – ఈ అంగాలు ఏర్పాటు – హక్కులు, విధులు, నిర్వహణ నిర్ధిష్టంగా రాజ్యంగంలో పొందుపరిచారు. ఇందులో లోక్ సభను దిగువ సభ అని లేదా ప్రజా ప్రతినిధుల సభ అని రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన రాజ్య సభను ఎగువ సభ అని అంటారు. లోక్ సభ, రాజ్య సభ కలసి ఉమ్మడిగా పార్లమెంటు అవుతుంది. దేశ అవసరాలకు తగినట్టు ప్రజాహిత శాసనావళిని ఆర్ధిక వ్యవస్థను పటిష్టం చేసే శాసనాలను ఎప్పటికప్పుడు సిద్దపరచడం పార్లమెంటు విధులలో ప్రముఖమైనవి. రాజ్యాంగానికి మొట్టమొదటి సవరణ 1951లో జరిగింది. ఇప్పటకి 74 సార్లు (1995) భారత రాజ్యంగాన్ని సవరించారు.

రాష్ట్రపతి : భారతదేశానికి రాజ్యంగ రీత్యా అధిపతి'రాష్ట్రపతి' దేశపాలన అంతా రాష్ట్రపతి పేరుమీదనే జరుగుతుంది. పార్లమెంటు ఉభయ సభలు (లోక్‌సభ, రాజ్యసభ) రాష్ట్రాలలోని శాసన సభలోని సభ్యులు కలసి నియోజక వర్గ ఎలక్ట్రోరల్ కాలేజి వర్గంలో ఏర్పడి రాష్ట్రపతిని ప్రతి ఐదేళ్ళకొకసారి ఎన్నుకుంటారు. పరిపాలన అంతా రాష్ట్రపతి పేరుమీదనే జరిగినప్పటికి కేంద్ర మంత్రివర్గ సలహామేరకు మాత్రమే అధికారాలు చెలాయించవలసి ఉంటుంది.

హింసా మార్గం ఆటవిక మార్గం : అహింసా పథమే మానవుడు నడవ వలసిన మార్గం – గాంధీ

శాంతికాములు ధన్యులు. అందుకే వారిని భగవంతుని బిడ్డలు అని అంటారు. –మత్యు5:9 (కొత్త నిభంధన)

అణచిపెట్టే తత్వం గలవారు తప్ప వేరొకరు యుద్ధాన్ని ఆయుధంగా వాడుక చేయరు. ఖురాన్ 2:193

సర్వేజనా సుఖినో భవంతు

పికాసో చిత్రించిన గూర్నికా వర్ణచిత్రం

స్పెయిన్‌లోని గూర్నికా – బాస్క్ పట్టణంపై (1969) జర్మనీవారు బాంబుల దాడి జరిపి ధ్వంసం చేశారు. ఈ దుర్ఘటనకు తీవ్రంగా స్పందించిన జగత్ప్రసిద్ధిగన్న స్పానిష్ – ఫ్రెంచి చిత్రకారుడు పికాసో (1881–1973) ఈ గూర్నికా వర్ణ చిత్రాన్ని చిత్రించి ప్రపంచానికి అందించాడు. మొట్ట మొదటి సారిగా అమాయిక పౌరజీవనాన్ని స్తంభింప చేసిన ఈ ఆధునిక మారన యుద్ధం పట్ల నిరసన వ్యక్తం చేయడమే పికాసో ప్రయోగించిన ఈ వర్ణ చిత్రంలోని ఇతివృత్తం. 1945లో హిరోసిమాపై ఆటబాంబు దాడివలల్ల ఇటువంటి మారణ కాండయే జరిగింది. అమాయిక ప్రజలు ఎటువంటి బాధలకు గురి అవుతారో పికాసో ఈ వర్ణ చిత్రంలో ప్రదర్శించి మనందరి కళ్లు చెమర్చేలా చేశాడు.

భారత – రాష్ట్రాలు, నగరాలు : కొత్త పేరు – పాతపేర్లు

| కొత్త పేరు | పాతపేరు | కొత్తపేరు | పాతపేరు |
|---|---|---|---|
| అలంపుఝా | అలెప్పీ | ఛత్రపతి శివాజీ టెర్మినస్ | విక్టోరియా టెర్మినస్ |
| అలువా | అల్వాయి | తమిళనాడు | మద్రాసు రాష్ట్రం |
| కన్నూర్ | కననూర్ | తిరువనంతపురం | త్రివేండ్రమ్ |
| కర్ణాటక | మైసూరు రాష్ట్రం | తూత్తుకుడి | టూటికోరిన్ |
| కాంచీపురం | కంజీవరం | త్రిసూర్ | ట్రిచూర్ |
| కొచ్చి | కొచ్చిన్ | పాండిచ్చేరి | పుదుచ్చేరి |
| కొడగు | కూర్గు | పానాజీ | పంజీమ్ |
| కొల్లం | క్వయిలాన్ | పూణే | పూనా |
| కొజికోడ్ | కాలికట్ | మడికేరి | మెర్కరా |
| ఖెడా | ఖైరా | మైలదుత్తురై | మాయవరం |
| చింతామణి దేశ్‌ముఖ్ | చర్చిగేట్ | విజయవాడ | బెజవాడ |
| టెర్మినస్ (సి.ఎస్.టి) | | | |
| (సి.డి.డి.టెర్మినస్) | | వారణాసి | బనారస్ |
| చైన్నై | మద్రాసు | వైజాగ్/విశాఖపట్నం | వైజాగ్‌పట్టం/వాల్తేరు |

గాంధీ పేజీలు – గాంధీ పథం

కఠోరమైన క్రమశిక్షన గాంధీజీకి ఆరోప్రాణం. వ్యక్తిత్వ వికాసానికి ఆయన మర్గదర్శక సూత్రాలు పది :

1. మిత భాషి
2. వినదగు నెవ్వరు చెప్పిన
5. ఖర్చుచేసే ప్రతీ పైసా లెక్క పెట్టాలి, నీ సంపదకు నీవు ధర్మకర్తవు మాత్రమే
6. ప్రార్థనకు అలవాటు కావాలి.

కొందరు తెలుగు ప్రముఖుల జయంతి / వర్ధంతి వివరాలు

| పేరు | జయంతి | వర్థంతి |
|---|---|---|
| విప్లవ నాయకుడు అల్లూరి సీతా రామారాజు | 4-7-1897 | 7-5-1924 |
| చిత్రకారుడు దమెర్ల రామారావు | 8-3-1897 | 20-5 -1928 |
| జాతీయనాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు | 23-8-872 | 20-5-1957 |
| సంఘసంస్కర్త కందుకూరివేరేశలింగం పల్లి | 16 -4 -1848 | 27 - 5-1919 |
| మహాకవి గుఅజాడ వేంకట అప్పారావు | 21-9-1861 | 30-11-1915 |
| మహా కవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు | 15-4-1910 | 15-06-1983 |
| సంగీత కళానిధి ద్వారం వేంకటస్వామి నాయుడు | 3-11-1893 | 25-11-1964 |
| రంగస్థల నటుగు బళ్లారి రాఘవ | 2-8-1880 | 17-4-1975 |
| జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ | 06 -10-1895 | 18-10-1976 |
| భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాథాకృష్ణన్ | 05-09-1888 | 17-04-1975 |
| సంఘసేవిక దుర్గాభాయి దేశ్‌ముఖ్ | 15-7-1909 | 09-05-1981 |
| అమరజీవి పొట్టి శ్రీరాములు | 16-03-1901 | 15-12-52 |

## ఆరోగ్య సూత్రాలు

సాధారణంగా ఉండవలసిన నెత్తురు పోటు :
(బ్లడ్ ప్రెషర్)
100/60 నుంచి 140/90 (mm,/Hg)
(50 ఏళ్ళు పై బడ్డవారికి)
100/80 నుంచి 160/90 (mm,/Hg)
(ఏబై ఏళ్ల లోపలి వారికి)
రోజులో ఎల్లప్పుడు ఒకే లాగా ఉండు నాడీ రేటు 60-90
సాధారణ శరీర ఉష్ణోగ్రత 98.6$^0$F/ 37$^0$ C

**అనారోగ్యానికి సూచనలు**

శరీర సంబంధమైన, మానసిక సంబంధమైన నిత్యమూ చేసుకునే పనులు చేసుకోలేక పోవడం.

1. నైతిక విలువలను గూర్చి అజ్ఞానం,
2. వృత్తిపరమైన గాని గృహ సంబందమైన గాని విషయాలు
3. జీవితంలో తృప్తిలేక పోవడం
4. ప్రతిదాని గురించి శంకిచండం
5. అహం పెరుగుదల ఒత్తిడి లొంగిపోవుటకు దారి తీయును.

**అనారగ్య సూచనలు కనిపిస్తే :**

★ లంకణం పరమౌషధం (ఘనాహార48 గంటలు తనికుండా)
★ ద్రవరూప ఆహారం మీదనే ఆధారపడాలి.
★ 24 గంటలలో 8 గ్లాసుల (2 లీటర్లు ) మంచి నీరు త్రాగాలి.
★ జ్వరం వస్తే తలనొప్పి మాత్ర
★ ఆరుగంటలకొకసారి తీసుకోవాలి.
★ 48 గంటల్లో జ్వరం తగ్గకపోతే వైద్యుణ్ణి సంప్రదించాలి.

జబ్బు చేసినపుడు ఏ జంతువు తిండి తినదు, మానవుడు తప్ప, ఎంత తిన్నది కాదు. తిన్నది జీర్ణించుకుంటేనే ఆరోగ్యం.

**ఆరోగ్యం మంటే ?**

★ రోజూ మంచి నిద్ర పడుతాందా?
★ సకాలానికి విరేచనమవుతాందా?
★ మంచి ఆకలి ఉందా?
★ రోజూ చేసే పనిలో ఆనందం ఉందా?
ఛాతీ కొలత పొట్ట కొలత కంటే ఎక్కువైనదా!

ఈ ఐదు ప్రశ్నల్లో ఏ ఒక్క దాని సమాధానం 'కాదు' అంటే ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. వైద్య సలహా పొంది జీవన విధానంలో మార్పు తీసుకురావాలి.

ప్రతీ రోజూ ఒడిదుడుకులు లేకుండా క్రమ పద్దతిలో జీవయాత్ర సాగాలి.

తినేటప్పుడు నీళ్లు తాగకూడదు.(గొంతుక అడ్డ ం పడినప్పుడు తప్పు) భోజనం చేసిన పది నిముషాల తరువాత నీళ్ళు త్రాగాలి.

**కారణాలు :**

★ నీళ్ళు తాగితే తినవలసినంత తినలేక పోవడం జఠరరసం పల్చబడిపోయి పనిచేయకపోవచ్చు (జీర్ణ శక్తి తగ్గిపోవడం)

★ రోజుకి అప్పుడప్పుడు కనీసం రెండు లీటర్ల నీరైనా తాగాలి.

**అలా చేస్తే :**

★ నోటిలో పుండ్లురావు. పొట్టలో పుండ్లు రావు. ఆమ్లత తగ్గుతుంది.

★ కడుపులో మంట ఉండదు.

★ అజీర్ణం, కడుపుబ్బరం రాదు, మల బద్ధకం రాదు.

★ అజీర్ణానికి నాలుగు కారణాలు :

★ వేళ తప్పి తిండి తినడం

★ భోజనాలకు మధ్య చిరుతిళ్ళు తినడం

★ భోజనంతో నీళ్ళు తాగడం.

★ రోజులో త్రాగవలసినంత మంచినీరు సేవించక పోవడం.

## ఎత్తును బట్టి సాధారణంగా ఉండవలసిన వ్యక్తి బరువు

| పురుషులు | | స్త్రీలు | |
|---|---|---|---|
| ఎత్తు సెం.మీ | బరువు కి.గ్రా | ఎత్తు సెం.మీ | బరువు కి.గ్రా |
| 160 | 44-64 | 147 | 37 53 |
| 163 | 44-64 | 150 | 37-54 |
| 165 | 46-66 | 152 | 38-55 |
| 168 | 48-69 | 155 | 39-57 |
| 170 | 49-71 | 157 | 39-58 |
| 173 | 51-73 | 160 | 40-58 |
| 175 | 52-74 | 163 | 41-59 |
| 180 | 55-79 | 168 | 44-64 |
| 183 | 58-80 | 170 | 45-65 |
| 185 | 59-82 | 173 | 45-66 |
| 188 | 62-86 | 175 | 46-67 |

## జన్మమాసం మణిరత్నాలు : బర్త్‌స్టోన్స్

**ఆయా మాసాల్లో పుట్టిన వ్యక్తులు ధరించతగ్గ జాతి రత్నాల సంప్రదాయ వివరాలు**

| వరుససంఖ్య | మాసం | జాతిరత్నం పేరు | ధరించడం వల్ల ఫలితం |
|---|---|---|---|
| 1. | జనవరి | కెంపు -గార్నెట్ | కదురు |
| 2. | ఫిబ్రవరి | కురువవిందం - ఎమతిస్ట్ | చిత్తశుద్ధి |
| 3. | మార్చి | పగడం - విద్రుమం -కోరల్ | ధైర్యసాహసాలు |
| 4. | ఏప్రిల్ | వజ్రం - డైమండ్ | అమాయకత్వం |
| 5. | మే | మరకతం -ఎమరాల్డ్ | విజయం |
| 6. | జూన్ | ముత్యం -పెర్ల్ | ఆరోగ్యం |
| 7. | జూలై | మాణిక్యం -రూబీ | సంతృప్తి |
| | | దాంపత్యం సౌఖ్యం | |
| 8. | ఆగష్టు | పచ్చ -పెరిడాట్ | దాంపత్య సౌఖ్యం |
| 9. | సెప్టెంబరు | నీలం -సెఫైర్ | స్పష్టమైన ఆలోచనా సరళి |
| 10. | అక్టోబరు | వైడూర్యం -ఓపాల్ : కేట్స్ -ఐ టూర్మలీన్ | ఆశ |
| 11. | నవంబరు | గోమేథికం - పుష్యరాగం : టోపాజ్ | అన్యోన్యం |
| 12. | డిసెంబరు | ఫిరోజారాయి - టార్క్వాజ్ :జిర్కాన్ | ఐశ్వర్యం |

## తులా కొలమానములు

భారత దేశంలో మెట్రిక్ పద్ధతి పార్లమెంటు శాసనం ద్వారా 1957లో అమలులోనికి వచ్చింది. ఇది దశాంశ పద్ధతి పై ఆధారపడి ఉంది. యునైటెడ్ స్టేట్స్ తప్ప ప్రపంచంలో పెక్కు దేశాల్లో మెట్రిక్ పద్ధతినే పాటిస్తున్నారు.

### దైర్ఘ్య (దూర) మానం

రెండు స్థల బిందువుల మధ్య దూరములను కొలుచుట దూరమానం, దూరమును కొలుచుటకు స్కేలు, టేపు, సర్వే గొలుసు ఉపయోగపడతాయి.

| | | |
|---|---|---|
| 10మిల్లీ మీటర్లు | = | 1 సెంటిమీటరు |
| 10 సెం.మీ | = | 1 డెసీ మీటరు |
| 10 డెసి మీటర్లు(100సెం.మీ=1 మీటరు | | |
| 10 మీటర్లు | = | 1 డెకా మీటరు |
| 10 హెక్టామీటర్లు | = | 1 కిలో మీటరు/కి.మీ |

### మార్పిడి గుణాంకం

| | | |
|---|---|---|
| 1 హెక్టారు | = | 2.471 ఎకరాలు |
| 1 ఎకరం | = | 0.4047 హెక్టారు |
| 1 అంగుళం | = | 2.54 సెం.మీ |
| 1 సెం.మీ | = | 0.3937 అంగుళం |
| 1 మీటరు | = | 39.3701 అంగుళాలు |
| 1 అంగుళం | = | 3.2808 అడుగు |
| 1 గజం | = | 0.9144 మీటరు |
| 1 మీటరు | = | 03936 గజములు |
| 1 మైలు | = | 1.6093 కి.మీ |
| 1 మిల్లీ మీటరు | = | 0.03936 అంగుళం |
| 1 గ్రాము | = | 0.3553 ఔన్సు |
| 1 ఔన్సు | = | 28.35 గ్రాములు |
| 1 కి. గ్రా | = | 2.2046 పౌనులు |
| 1 మీ.మీ | = | 0.03937 అంగుళం |
| 1 చ.మీ | = | 10.7639 చ.అ.1.1960 చ.గ |
| 1.చ.కి.మీ | = | 0.386చ.మె, 2.59 చ.కి.మీ . |
| 1 చ.అ. | = | 0.4516 చ.కి.మీ |
| 1 చ.అ | = | 0.0929 చ.మీ |
| 1 చ.గ | = | 0.18361 చ.కి.మీ. |
| 1 లీటరు | = | 2.11 అమెరికన్ పైంట్ |

=0.22.(0.28.4 మి.లీ. = ద్రవనౌన్సు)

| | | |
|---|---|---|
| 1 ఘన సెం.మీ | = | 0.0610 ఘ.అం. |
| 1 ఘనపు సెం.మీ | = | 0.0610 ఘజ అం. |
| 1 ఘన అం. | = | 16.387 ఘ. సెం.మీ |
| 1 ఘ. మీ | = | 35.3146 ఘ. 1.3079 ఘ.గ |
| 1 ఘనపు గజం | = | 0.7646ఘనమీటరు |
| 1 గాలను (బ్రిటీషు) | = | 4.54461 లీటరు |
| 1 గాలను (అమెరికన్) | = | 3.7854 లీటరు |

బంగారు తూకం – కొత్త

బంగారు తూకంలో 5,10,50,100,200,500 మిల్లీ గ్రాములు, 1,2,4..కిలో గ్రాములు తూకములు వాడుక చేస్తారు

| | |
|---|---|
| 1000 మిల్లీ గ్రాములు | 1 గ్రాము |
| 1000 గ్రాములు | 1 కిలో గ్రాము |
| 11 మిల్లీ గ్రాములు | 1 గురిగింజ ఎత్తు |
| 11.664 గ్రాములు | 1 తులం |
| 8 గ్రాములు | 1 కాసు (సవరము) |

బంగారం తూకం – పాత

| | |
|---|---|
| 1.వీసం | వడ్ల గింజ ఎత్తు |
| 2 వీసములు | 1 పరక |
| 2 పరకలు | 1 పాతిక |
| 2 పాతిలకలు | 1 అడ్డిగ |
| 2 అడ్డిగలు | 1 చిన్నము |
| 2 చిన్నములు | 1 తులం |

రత్నాల తూకం

ఒక కారట్టు = 200 మిల్లీ గ్రాములు

బరువు – తూకం

1000 గ్రాములు = 1 కిలో గ్రామం

ద్రవమానం

రూపాయికి నూరు పైసలు, అర్ధరూపాయికి 50 పైసలు , పావలాకు 25 పైసలు

కాలమానం

సెకను (")

| | | |
|---|---|---|
| 60 సెకనులు | = | 1 నిముషం |
| 60 నిముషాలు | = | 1 గంట |
| 24 గంటలు | = | 1దినం |
| 7 దినములు | = | 1 వారం |
| 4 వారాలు | = | 1 మాసం/ నెల |
| 12 మాసాలు | = | 1 సంవత్సరం |
| 10 సంవత్సరాలు | = | 1 దవాబ్ది |
| 100 సంవత్సరాలు | = | 1 శతాబ్ది |
| 1000 సంవత్సరాలు | = | 1 సహస్రాబ్ధి |
| 25 సంవత్సరాలు | = | రజతవర్షం |
| 50 సంవత్సరాలు | = | స్వర్ణ వర్షం |
| 60 సంవత్సరాలు | = | వజ్ర వర్షం |
| 75 సంవత్సరాలు | = | అమృత వర్షం |
| 100 సంవత్సరాలు | = | శత వర్షం (శతాబ్ధి) |

అంతర్జాతీయ కాగితం (పేపరు)
ప్రమాణములు

| | మి.మీ. | అంగుళాలు |
|---|---|---|
| A0 | 841X1189 | 33.114X46.81 |
| A1 | 594x841 | 23.39x33.11 |
| A3 | 297X420 | 11.69X16.54 |
| A4 | 210X297 | 8.27X11.69 |
| A5 | 148X210 | 5.83X8.27 |
| A6 | 105X148 | 413X5.83 |
| A7 | 74X105 | 2.91X4.13 |
| A8 | 52X74 | 2.05X8.27 |
| A9 | 37X52 | 1.02X1.146 |

గమనికి : 1:2 నిష్పత్తి భుజాలు గల దీర్ఘ చతురస్ర విస్తీర్ణం ఆధారంగా గణించబడినది.

వ్రాయడానికి పనికి వచ్చే కాగితం (పేపరు)

24 తావులు = 1 దస్తా

కాగితం (పేపరు) ముద్రణ

500 తావులు (షీట్లు) = 1 రీము

ముద్రణ

1 పాయింటు = 1/12 అంగుళం.

1 పెకా = 12 పాయింట్లు

ముద్రణ కాగితము
ప్రింటింగ్ పేపరు
గ్రాములు/చ.మీ .

| డబుల్ క్రౌన్ | డబుల్ డెమీ |
|---|---|
| 20" ×30" | 23"×36" |
| 51.8×76.2cm | 56.9×91cm |

బౌఫార్ట్ పవనమానం

నేలమట్టం నుంచి 10 మీటరుల పైన పవనద్రుతి 1805లో నిశిత పరిశోధనలు నిర్వహించి ఫ్రాన్సిస్ బౌఫార్ట్ పవనవేగాన్ని 0 –12 స్థాయిలలో ప్రమాణీకరించాడు.

| స్థాయి | పవనవేగం కి.మీ/గం. | | | | పైకి కనిపించే |
|---|---|---|---|---|---|
| 0. | 2 కంటె తక్కువ | ప్రశాంతత | కామ్ | – | పొగ నిటరుగా పోతుంది |
| 1. | 2–5 మధ్య | చిరుగాలి | స్లైట్ ఎయిర్ | – | పొగ ఏదో ఒకవైపుకు పోతుంది |
| 2. | 6–11 మధ్య | పిల్లగాలి | స్లైట్ బ్రీజ్ | – | ముఖం మీద గాలి పడి అలికిడి తెలుస్తుంది. |
| 3. | 13–19 మధ్య | మందపవనం | జెంటిల్ బ్రీజ్ | – | ఆకులు, రెమ్మలు, కదులుతాయి, దుమ్ము, దూళి, ఎగురుతాయి. |
| 4. | 21–29 మధ్య | ఒక మాదిరి గాలి | మోడ్రేట్ బ్రీజ్ | – | కాగితాలు ఎగురుతాయి; చిన్న కొమ్మలు కదులుతాయి |
| 5. | 31–39 మధ్య | పైరు గాలి | ఫ్రెష్ బ్రీజ్ | – | చిన్న మొక్కలు ఊగుతాయి. |
| 6. | 40–50 మధ్య | ఈదురు గాలి | స్ట్రాంగ్ విండ్ | – | పెద్దకొమ్మలు ఊగుతాయి, జెండాలు కొట్టుకుంటాయి, |

| | | | | |
|---|---|---|---|---|
| 7. 51–61మధ్య | పెనుగాలి | మోడ్రేట్ గేల్ | – | పెద్దచెట్లు ఊగుతాయినడక కష్టం |
| 8. 63–74మధ్య | గాలి దుమారం | ఫ్రెష్ గేల్ | – | కొమ్మలు విరాగిపోతాయి; నడక దుర్లభం |
| 9. 76–87 మధ్య | ప్రచండ వాయువు | స్ట్రాంగ్ గేల్ | – | ఫ్యాక్టరీ చిమ్నీలు దెబ్బతింటాయి; కొద్ది నష్టం |
| 10. 88–101మధ్య | ప్రచండ వాయువు | హోల్ గేల్ | – | కూకటి వేళ్లతో సహా చెట్లు లేచిపోతాయి; నష్టం అపారం |
| 11. 103–115 మధ్య | తుఫాను –స్టార్మ్ | | – | విద్యుత్ స్తంభాలు వంగిపోతాయి, ఎలక్ట్రిక్ ఎచ్.టి. టవర్లు దెబ్బతింటాయి. ధ్వంసం ఎక్కువ |
| 12. 115 కంటె ఎక్కువ | ఉప్పెన | హరికేన్ | – | భవనాలు కూలుతాయి; సర్వనాశనం. |

కరెంటు ఖర్చు – విద్యుత్ వాడకం

నెల (30రోజుల)కు ఖర్చయ్యే యూనిట్లు

| విద్యుత్ పరికరం | వాట్టేజి | రోజుకు ఎన్ని గంటల వినియోగం | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 1/2 | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| బల్బు /ట్యూబు | 25 | 0.38 | 0.75 | 1.5 | 2.25 | 3.0 | 3.75 | 4.5 |
| బల్బు/ట్యూబు | 40 | 0.6 | 1.2 | 2.4 | 3.6 | 4.8 | 6.0 | 7.2 |
| బల్బు/ట్యూబు | 60 | 0.9 | 1.8 | 3.6 | 5.4 | 7.2 | 9.0 | 10.8 |
| బల్బు/ట్యూబు | 100 | 1.5 | 3.0 | 6.0 | 9.0 | 12.0 | 15.0 | 180. |
| సీలింగ్ ఫ్యాన్ | | | | | | | | |
| 36" / 48" | | | | | | | | |
| 56" | 50 | 0.75 | 1.5 | 3.0 | 4.5 | 6 | 7.5 | 9.0 |
| 60" | 60 | 0.9 | 1.8 | 3.6 | 5.4 | 7.2 | 9.0 | 10.8 |
| టేబుల్ ఫ్యాన్ | | | | | | | | |
| 12" / 16" | | | | | | | | |
| ఇస్త్రీ పెట్టె (ఎలక్ట్రిక్ ఐరన్) | 40 | 0.6 | 1.2 | 2.4 | 3.6 | 4.8 | 6.0 | 7.2 |
| దోభీ ఐరన్ | 550 | 8.3 | 16.5 | 33.0 | 49.5 | 66.0 | 82.5 | 99.0 |
| గీజర్ | 2000 | 30 | 60 | 120 | 180 | 240 | 300 | 360 |
| గీజర్ | 3000 | 45 | 90 | 180 | 270 | 360 | 450 | 540 |
| రైస్‌కుక్కర్ | 500 | 7.5 | 15 | 30 | 45 | 60 | 75 | 90 |
| గ్రైండర్ (పెద్దది) | 200 | 3 | 6 | 12 | 18 | 24 | 30 | 36 |
| గ్రైండర్ (చిన్నది) | 50 | 0.8 | 1.5 | 3 | 4.5 | 6 | 7.5 | 9 |
| వాషింగ్ మెషిన్ | 200 | 3 | 6 | 12 | 18 | 24 | 30 | 36 |
| ఎయిర్ కండీషనర్ 1 టన్ను | 1400 | 21 | 42 | 84 | 126 | 168 | 210 | 250 |
| ఎయిర్ కండీషనర్ 1.5 టన్ను | 1800 | 27 | 54 | 108 | 162 | 216 | 270 | 324 |
| ఫ్రిజ్ చిన్నది 160 లీ. | 200 | 3 | 6 | 12 | 18 | 24 | 30 | 36 |
| పెద్దది 300 మి.లీ | 300 | 4.5 | 9 | 18 | 27 | 36 | 45 | 54 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| రేడియో | 50 | 0.8 | 1.5 | 3 | 4.5 | 6 | 7.5 | 9 |
| టి.వి. | 150 | 2 | 5 | 9 | 14 | 18 | 23 | 27 |
| నీటి పంపు (బోరు) | 1.0ఎచ్.పి11 | 22 | 44 | 66 | 88 | 110 | 132 | |
| నీటి పంపు | 2.5ఎచ్.పి. 28 | 56 | 112 | 168 | 224 | 280 | 336 | |
| నీటి పంపు | 5.0 ఎచ్.పి56 | 112 | 224 | 336 | 448 | 560 | 672 | |
| నీటి పంపు | 7.5 ఎచ్.పి84 | 168 | 336 | 504 | 672 | 840 | 1008 | |

ఉదా :1. ఒక ట్యూబు, బల్బు 40 వాల్టులు రోజుకి 3గం॥లు వాడితే నెలకు 3.6 యూనిట్లు ఖర్చు అవుతుంది.

2. ఒక ఎచ్.పి. నీటి పంపును రోజుకు 1 గంట వాడితే నెలకు 22 యూనిట్లు ఖర్చు అవుతుంది.

---

## గ్రీకు వర్ణములు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| A | ∝∝ | alpha | అల్ఫా | N | ν | nu | న్యూ (నూ) |
| B | β | beta | బీటా | Ξ | ξ | xi | క్సై |
| r | γ | gamma | గామా | 0 | 0 | omicron | ఓమిక్రాన్ |
| ∇ | δ | delta | డెల్టా | Π | π | pi | పై |
| E | ∈ | epsilon | ఎప్సిలాన్ | P | ρ | rho | రో |
| Z | ζ | Zeta | జీటా | Σ | σ | Sigma | సిగ్మా |
| H | η | eta | ఈటా | T | τ | tau | టౌ |
| θ | θ ϑ | theta | తీటా | Υ | ν | upsilon | అప్సిలాన్ |
| I | ι | iota | అయోటా | Φ | ϕ | Phi | ఫై |
| K | κ | kappa | కప్పా | X | χ | chi | కై |
| Λ | λ | lamda | లామ్డా | Ψ | ψ | psi | సై |
| M | μ | mu | మ్యూ, (మూ) | Ω | ω | omega | ఓమేగా |

